పత్రికాప్రకటన కాకినాడ ఆగష్టు 05, 2019.

స్పందన కార్యక్రమంలో ఇప్పటి వరకు 37వేల ఫిర్యాదులు, అర్జీలు వచ్చాయని, వాటిలో 27వేల ఫిర్యాదుల ను పరిశీలించి అర్థమైనవిగా గుర్తించామని జాయింట్ కలక్టరు జి.లక్ష్మీశ తెలిపారు. సోమవారం నాడు కాకినాడ కలక్టరేట్ లో విలేఖరులతో మాట్లాడుతూ స్పందనలో వచ్చిన అర్జీలు, ఫిర్యాదుల్లో సుమారు 5,600 వరకు పరిష్కరించడం జరిగిందని జాయింటు కలక్టరు తెలిపారు. స్పందనలో వచ్చిన ఫిర్యాదులను నాణ్యతతో పరిష్కరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అర్జీ, ఫిర్యాదు దారులు ఫిర్యాదులను కాకినాడ కలక్టరేట్ లోనే ఇవ్వనవసరం లేదని మండల స్థాయిలో తాహాశిల్దార్లు, ఎమ్.పి.డి.ఓలు సంబంధిత శాఖలు అధికారులు, అదే విధంగా డివిజనల్ స్థాయిలో ఆర్డిఓలుకు ఇవ్వాలని వచ్చిన ప్రతి అర్జీని, ఫిర్యాదును ఆన్ లైన్ లోరిజిష్టరు చేసి రశీదు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఫిర్యాదును వారం రోజులు, 15రోజులు, నెల రోజులు నిర్ణీత సమయంలో పరిష్కారం చేయడం జరుగుతుందని, నాణ్యతతో కూడిన పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు. ఫిర్యాదుదారులు పలుమార్లు కలక్టరేట్ కు రావడం వ్యయప్రయాసలతో కూడుకొన్నదని, అర్జీ ఎక్కడ ఇచ్చినా అది తప్పక పరిష్కారం చేయడం జరుగుతుందని, పరిష్కారం కాకపోతే దానికి గల కారణాలు తెలియజేయడం జరుగుతుందన్నారు. ఫిర్యాదుదారులు వారు ఉన్న ప్రాంతంనకు దగ్గరలో గల మండలంలో ఫిర్యాదు ఇచ్చి రశీదు తీసుకోవాలని జాయింట్ కలక్టరు తెలిపారు. గోదావరి వరదల వల్ల దేవిపట్నం మండలంలోని కొన్ని గ్రామాలు ముంపుకు గురిఅయ్యాయని జిల్లా కలక్టరు 10మంది జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని జాయింట్ కలక్టరు లక్ష్మీశ తెలిపారు. ముంపు ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి భోజనం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా రవాణా సౌకర్యం నిమిత్తం పడవలు ఏర్పాటు చేసామని, ఉల్లిపాయలు, బంగళాదుంపలు, నిత్యావరసర సరకులు ఇప్పటికే తంలించి ముంపు ప్రాంతాల్లో పంపిణీకి చర్యలు చేపట్టడం జరుగుతుందని జెసి తెలిపారు.

అత్యాచార కేసుల్లో 9మంది ఎస్.సి, ఎస్.టి బాధితులకు జెసి జి.లక్ష్మీశ కారుణ్య నియామక ఉత్తర్వులను సోమవారంనాడు కాకినాడ కలక్టరేట్ లో అందజేసారు. 1.దారా దుర్గాప్రసాద్‌కు జూనియర్ అసిస్టెంట్ గా డిస్ట్రిక్ ఫైర్ ఆఫీసరు కాకినాడ, పోతుల నాగేంద్రబాబు జూనియర్ అసిస్టెంట్ గా డిప్యూటీ కంట్రోలర్‌లీగల్ మెట్రాలజీ, కాకినాడ, కొప్పులకృష్ణ ప్రసాద్ జూనియర్ అసిస్టెంట్ ఎస్.ఇ ఆర్ అండ్ బి కాకినాడ చేగాండిమురళీ జూనియర్ అసిస్టెంట్, రీజనల్ జాయింట్ డైరెక్టరు మహిళాభివృద్ధి, శిశు సంక్షేమం ఏలూరు, గోసాలరాంబాబు, ఆఫీసు సబార్డినేట్ జాయింట్ డైరెక్టర్ పశుసంవర్ధక శాఖ, కాకినాడ, కోరుమిల్లి విజయ, ఆఫీసు సబార్డినేట్ పశుసంవర్ధక శాఖ కాకినాడ, శ్రీమతి లంకమరియ్యమ్మ స్వీపరు ప్రిన్సిపాల్ ఆర్ఎమ్‌సి కాకినాడ, బేలంరమేష్ స్వీపరు రీజనల్ జాయింట్ డైరెక్టరు, కాలేజీ ఎడ్యూకేషన్ రాజమహేంద్రవరం, చాపల వీరబాబు, స్వీపరు డిఇఓ, కాకినాడ కార్యాలయంలో నియామక ఉత్తర్వులు జెసి జి.లక్ష్మీశ ట్రైనీ కలక్టరు ప్రతిభారాణి, జెసి-2 జి.రాజకుమారి, ఆర్‌డిఓ సిహెచ్.సత్తిబాబు, తదితరులు అభ్యర్థులకు అందజేసారు.

అలరించిన కళాజాతలుః- కాకినాడ కలక్టరేట్ లో సోమవారంనాడు స్పందన కార్యక్రమంలోఉపసంచాలకులు సమాచార శాఖచే ఏర్పాటు చేసిన కళాజాతలు ఎంతగానో అర్జీదారులను అలరించాయి. టి.పవన్ కుమార్, మాదవపట్నం వారు ప్రదర్శించిన వీధినాటకం, వి.రాంబాబు ద్రాక్షారామం వారు ప్రదర్శించిన బుర్రకథ కార్యక్రమాల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాలు అమ్మఒడి, వైద్య ఆరోగ్యం, కాలాగుణమైన వ్యాధులు తీసుకోవల్సిన జాగ్రత్తలు, దోమల నివారణ, దోమతెరల వాడకం, డెంగ్యూ, మలేరియా జ్వరాలు వ్యాప్తి తీసుకోవల్సిన నివారణ చర్యలు, పొదుపు, విద్య తదితర అంశాలపై ప్రదర్శనలు చేసారు.

( సమాచార శాఖచే జారీ)